RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 మంగళవారం 01 అక్టోబర్ 2024

Digital Edition

# దసరాకు 6 వేల ప్రత్యేక బస్సులు

**మన సాక్షి గొంతుక డెస్క్**




హైదరాబాద్ శివారు నుంచి వివిధ ప్రాంతాలకు సర్వీస్ లు ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు బస్సులు కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వెల్లడి.హైదరాబాద్ %-% ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సమయాభావం తగ్గించేందుకు హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి దసరాకు ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. సొంతూళ్లకు వెళ్లే వారి కోసం ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, సంతోష్ నగర్, కేపీహెచ్బీ, తదితర ప్రాంతాల నుంచి స్పెషల్ సర్వీసులను అందుబాటులో ఉంచనుంది. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసింది.దసరా పండుగకు ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై తమ క్షేత్ర స్థాయి అధికారులతో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వర్చ్వల్గా సమావేశమయ్యారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీ ఉద్యోగుల కృషి అభినందనీయమన్నారు. గత దసరాతో పోల్చితే ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు వల్ల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని, గతంలో మాదిరిగానే ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రద్దీని బట్టి ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు.బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఈ పండుగలకు 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుంచి 15వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించినట్లు చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రం నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వివరించారు.అక్టోబర్ 12న దసరా పండుగ ఉన్నందున.. 9, 10, 11 తేదిల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని, ఆయా రోజుల్లో అవసరాలకు అనుగుణంగా మరిన్నీ ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. రద్దీ రోజుల్లో ఎన్హెచ్ఐఏ అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సులకు టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక లేన్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు

# దసరా పండుగ లోపు డీఎస్సీ నియామకాలు




**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణ రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 1:3 ప్రాతిపదికన ఫలితాలు విడుదల చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 1న డీఎస్సీ నోటిఫికేషన్ను విడుదల చేశామని, జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 2,46,584 మంది హాజరు అయ్యారని తెలిపారు. 66 రోజుల్లో పరీక్షలు నిర్వహించి, ఫలితాలు విడుదల చేయడంలో పేద ప్రజల పట్ల మా చిత్తశుద్ధి కనిపిస్తోందన్నారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఫలితాల కోసం విశేష కృషి చేశారని, వారి అందరినీ సీఎం అభినందించారు.9లోగా నియామాకాలు ఫైనల్ నియామకాలు దసరా పండుగ లోపు చేస్తామని సీఎం చెప్పారు. అక్టోబర్ తొమ్మిదో తేది లోపు సర్టిఫికెట్ వేరిఫికేషన్ చేసి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామన్నారు. తెలంగాణలో దసరా పండుగ ప్రతీ ఒక్కరు ఘనంగా నిర్వహించుకుంటారని చెప్పారు. బీఆర్ ఎస్ పదేళ్లలో ఏడు వేల టీచర్ పోస్టులే భర్తీ చేశారు.అతి తక్కువ టైంలో 11 వేల 62 ఉద్యోగాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.త్వరలో గ్రూప్-1 ఫలితాల వెల్లడి గ్రూప్-1 ఫలితాలను త్వరలో వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. టీజీపీస్సీని ప్రక్షాళన చేస్తామని కూడా చెప్పారు. గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి, వారిని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. తీవ్రమైన నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# ప్రజలను భయపెట్టాలనుకుంటున్నారా

**మన సాక్షి గొంతుక డెస్క్**




అమీన్పూర్ కూల్చివేతలపై విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, అమీన్పూర్ ఎమ్మార్వోపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అమీన్పూర్ మండలం శ్రీకృష్ణానగర్ లో మహమ్మద్ రఫీకి చెందిన ఆసుపత్రి భవనం కూల్చేయడంపై హైకోర్టుకు రంగనాథ్ వివరణ ఇచ్చారు. అమీన్పూర్ కూల్చివేతలతో హైడ్రాకు సంబంధం లేదని తెలిపారు. విచారణకు రంగనాథ్ సోమవారం (సెప్టెంబర్30) ఉదయం హైకోర్టు ముందు వర్చువల్గా హాజరయ్యారు.సెప్టెంబర్ 5వ తేదీన తాము ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఆసుపత్రి భవనాన్ని ఎలా కూల్చివేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఆదివారం ఎలా కూలుస్తారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలను భయపెట్టాలనుకుంటున్నారా అని నిలదీసింది. తాము అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెప్పాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్కు ఈ సందర్భంగా హైకోర్టు చురకంటించింది. అమీన్పూర్ గురించి అడిగితే కావేరి హిల్స్కు సమాధానం ఎందుకు చెప్తున్నారని సున్నితంగా మందలించింది.హైడ్రాకు కూల్చివేతలు తప్ప 38 పాలసీ లేదని ప్రజలనుకుంటున్నారని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. అధికారుల వివరణపై సంతృప్తి చెందని హైకోర్టు అమీన్పూర్ కూల్చివేతలపై స్టే కొనసాగిస్తున్నట్లు తెలిపింది. హైడ్రాతో పాటు అమీన్పూర్ ఎమ్మార్వో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది.

# హైడ్రా పేరుతో డ్రామాలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలుఅవినీతిమయంగా మారాయని కేంద్రమంత్రిబండిసంజయ్విమర్శించారు.సోమవారం(సెప్టెంబర్30) బండిసంజయ్ మీడియాతో మాట్లాడారు.'మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్ల అవినీతికి తెర లేపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తోంది.పేదల ఇండ్లు కూల్చడం ఇందిరమ్మ రాజ్యమా. బాధితులకు బీజేపీ అండగా నిలుస్తుంది.హైడ్రా మానవత్వం కోణంలో ఆలోచించాలి. ఢిల్లీకి పైసలు పంపడానికే ఈ అక్రమాలకు తెర లేపారు. వారసత్వ, కుటుంబ పార్టీలను బొందపెట్టే సమయం ఆసన్నమైంది.వారసత్వ రాజకీయాలకు బీజేపీ దూరం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు'అని బండిసంజయ్ హెచ్చరించారు.

# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**




తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు వివాదం చెలరేగిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ధర్మాసనం కాస్తా ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గిని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది.కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది.స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహాల్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది.తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందచేసిన బోయిని కొండ స్వామి



**మన సాక్షి గొంతుక**
**బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలం,సల్వాపూర్ గ్రామంలో అనారోగ్యా కారణాలతో కూరాకుల రాజు కన్నుమూశారు .వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు అదేవిధంగా తన వంతు సహాయంగా బోయిని కొండ స్వామి 3000/- రూపాయలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కిసరి కృష్ణ నడిగొట్టు జహింగర్ కుక్కల ఐయాలయ్య పబ్బోజు హరి సబుసు వెంకటేష్ వల్లూరి కిష్టయ్య కిసరి పెద్దనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళలతోనే మేలైన ఆహార శుద్ధి

## -మహిళల సాధికారత కోసం ఆడెపు ఫౌండేషన్ కృషి చైర్మన్ వెంకటేశ్




వరంగల్, సెప్టెంబర్ 30 (మన సాక్షి గొంతుక):
ప్రతీ మహిళా ఆరోగ్యకరమైన పోషకాహారాన్నే స్వయంగా తయారు చేసి కుటుంబంలో వడ్డిస్తుందని, అలాంటి స్ఫూర్తి కలిగిన వారు ఆహార శుద్ధి రంగంలోకి ప్రవేశిస్తే సామాజిక ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని, తద్వారా గణనీయమైన స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నేషనల్ లెవల్ రిసోర్స్ ప్రొఫెషనల్ మరియు కేంద్ర ఆహార శుద్ధి, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సలహాదారు డాక్టర్ పోలెపాక మోహన్ పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని 36వ డివిజన్ చింతల్ వద్ద వీనస్ పాఠశాలలో ఆడెపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో... కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం ఎఫ్ ఎం ఈ (ప్రధాన మంత్రి ఫార్మలైజేశన్ ఆఫ్ మైక్రో ఎంట్రప్రెన్యూర్స్) పథకం అందుకు తోడ్పడుతుందని తెలియజేశారు. ఆహార శుద్ధి రంగంలో అనుసరించాల్సిన మెలకువలని వివరించారు.ఫౌండేషన్ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ పథకం కింద మహిళా స్వయం సహాయక సంఘాలు, సభ్యులకు రాయితీపై రుణాలు అందించి క్లస్టర్ డెవలప్మెంట్ సెంటర్లు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పర్చి, సబ్సిడీపై రుణాలిచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 36వ డివిజన్ నిరుపేద, మధ్యతరగతి మహిళల సాధికారత కోసం ఫౌండేషన్ కృషి చేస్తుందని చైర్మన్ వెంకటేశ్ తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, డ్వాక్రా రుణాలు, ముద్ర రుణాలు, విశ్వకర్మ యోజనలో మహిళలకి కుట్టు మిషన్లు పంపిణి చేసి కుట్లు, అల్లికలు లాంటివి నేర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం చేయూత ఇస్తున్నదని తెలిపారు. ఆ ప్రయోజనాలు అందరూ పొందేలా ఫౌండేషన్ తరపున తాము సహాయ సహకారాలు అందిస్తామని వెంకటేశ్ అన్నారు. 36వ డివిజన్ మహిళలు స్వయం ఉపాధి పథకాలు ఉపయోగించుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆదర్శ మహిళా సంఘాల నాయకురాళ్ళు, వైద్యులని ఆడెపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.



# మల్యాల వ్యవసాయ కమిటీ చైర్మన్ గా బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్



**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**


మల్యాల వ్యవసాయ కమిటీ చైర్మన్ గా ముత్యంపేట గ్రామానికి చెందిన బత్తిని మల్లేశ్వరి- శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా కేతిరెడ్డి జీవన్ రెడ్డిని నియమిస్తూ వ్యవసాయశాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేయగా వీరితోపాటు 16 మంది డైరెక్టర్లను కూడా నియమించింది. నియమితులైన వారు రెండేళ్ల పాటు ఈ పదవులలో కొనసాగుతారు.డైరెక్టర్లు గా బొల్లం పాపిరెడ్డి, కంబాల రాజమల్లు, రామిడి శేఖర్, బర్ల లింగయ్య, డబ్బు సత్యవతి, కనకంట్ల జలంధర్, యాల్ల స్వామిరెడ్డి, బోధన్ మల్లేశం, ముప్పారపు విద్యాసాగర్, కోలకాని మారుతి, కుంజర్ల రవీందర్, గంద కోటేష్, కొడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, మల్యాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# అంజన్న ఆలయ భూములకు హద్దులు

## జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**


सैनी सतीश कुमार
Saini Sathish Kumar
सहायक निजी सचिव
गृह राज्य मंत्री
भारत सरकार
नार्थ ब्लॉक, नई दिल्ली–110001
ASSISTANT PRIVATE SECRETARY
TO MINISTER OF STATE
FOR HOME AFFAIRS
GOVERNMENT OF INDIA
NORTH BLOCK, NEW DELHI - 110001

No.MOS (Home)/BSK/APS/0255/2024 Date: 18.09.2024.

Respected Sir,

Office of Hon'ble Minister of State for Home Affairs, Government of India Shri Bandi Sanjay Kumar has received the representation from residents Muthyumpeta Village of Mallial Mandal, Jagtial District regarding fixing of boundaries for Shri Kondagattu Anjaneyaswamy Temple land/hillock.

As desired by Hon'ble Minister of State for Home Affairs, I am to forward the above request for favorable consideration as per norms.

With regards,

Yours Sincerely
(S. Sathish Kumar)

To
The Collector & District Magistrate,
Jagtial District.

House No. 2-10-1470, Telangana Power Diploma Engineers Association Building, Chaitanyapuri Colony, Karimnagar-505001
Office No. : 08782224567 E-mail : sainisathish@gmail.com

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం భూములు అన్యాక్రాంతం అవడంపై మరియు ప్రతినెల పౌర్ణమి రోజున గిరి ప్రదక్షణ సంబంధించిన భక్తుల సౌకర్యం కోసం నడకదారి కేటాయించాలని మల్యాల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ కుమార్ మరియు ఆంజనేయ స్వామి భక్తులు చేసిన విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కొండగట్టు ఆలయ భూముల హద్దులు వెంటనే నిర్ణయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను ఆదేశించారు. దిగువ కొండగట్టులో గల దేవస్థానం హద్దులు నిర్ణయించడంతోపాటు ఆక్రమణకు గురైన ఆలయ భూములను స్వాధీనం చేసుకోని హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు రాసిన లేఖ లో కోరారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు కు

## -ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి



వరంగల్, సెప్టెంబర్ 30 (మన సాక్షి గొంతుక):
గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ తరపున విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్టీఆర్ నగర్ లోని సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు అదేవిధంగా స్మశాన వాటిక, కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే నాగరాజును కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. 14వ డివిజన్ లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా ఎన్టీఆర్ నగర్ లోని మిగిలిన సిసి రోడ్లు డ్రైనేజీ పనులతో పాటు స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కమిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ కుమార్, నాయకులు ఓర్సు అంజయ్య, కొమ్ము వినయ్, మహిళా అధ్యక్షురాలు ఎస్.కె శైజాది యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, శోభ, కాసర్ల రఘు, యాంసాని సందీప్, ఆవుల అజయ్, వెంకట్రాజం, రమ్య, ప్రమీల, సరోజన, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన శంషాబాద్ మండల్ టీఎస్ఎస్ఓ కమిటీ

## ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్




**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

రాజేంద్ర నగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శంషాబాద్ మండల్ టీఎస్ఎస్ఓ కమిటీ ఆధ్వర్యంలో,నిర్వహించిన కార్యక్రమానికి,ముఖ్యఅతిథిగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్, పాల్గొన్నారు.సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ.సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులో ఉంటుందని అన్నారు. ప్రజలు, యువత సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని సూచించారు. టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందిఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ .గడ్డం సుధాకర్. టి ఎస్ ఎస్ ఓ శంషాబాద్ మండల్ కమిటీ సభ్యులు పి ప్రకాష్ .పరమేష్. వికాస్ .దీపక్ కుమార్ యాదవ్. అనిల్ .శ్వేత .శివాని .మహేశ్వరి. రూపాలి సింగ్ .నికిత



# ఎస్ ఎస్ యు విద్యార్థి "పోరుయాత్ర ముగింపు సభ"



**వరంగల్, సెప్టెంబర్ 30 (మన సాక్షి గొంతుక):**

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఎస్ ఎస్ యు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లలో పరిరక్షణకై విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ ఎస్ యు విద్యార్థి పోరుయాత్రను గత పది రోజుల నుంచి కొనసాగిస్తూ.. వివిధ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ సంక్షేమ హాస్టల్స్ ను పది రోజులపాటు తిరుగుతూ.. విద్యార్థులను కలుస్తూ.. హాస్టల్లలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సంక్షేమ హాస్టల్లలో కాస్మెటిక్ చార్జెస్ పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని మరియు అదే విధంగా మరికొద్ది రోజుల్లో చలికాలం మొదలవుతుంది కాబట్టి విద్యార్థులకు బెడ్ షీట్స్, మ్యాట్రెస్ మరియు సొంత భవనం కూడా నిర్మించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఎస్ ఎస్ యు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హెచ్చరిస్తున్నామని అన్నారు. అదేవిధంగా గత పది రోజుల నుంచి విద్యార్థులు మా దృష్టికి తీసుకువచ్చిన అనేకమైన సమస్యలను ఉన్నత అధికారులను కలిసి పరిష్కారమయ్యేంత వరకు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థులకు అండగా నిలబడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ రాష్ట్ర ఈసీ మెంబర్ మారపల్లి మనోజ్, స్వేరోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు మాదారపు విజయ్ కుమార్, చెట్టుపల్లి శివకుమార్ మరియు సిద్దు ముగింపు సభకు హాజరు కావడం జరిగింది.

# కొండగట్టు ఉద్యోగి పదవి విరమణ

**మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి**




శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు నందు స్వీపర్ పనిచేసి 61 సంవత్సరములు పూర్తి చేసిన నర్సయ్య స్వీపర్ సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య ను శ్రీ స్వామివారి శేష వస్త్రంచే సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాలన సిబ్బంది మరియు అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదనంగా బస్సులు కేటాయించాలని వినతి, ఎమ్మెల్యే చొరవతో...

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**



జగిత్యాల నుండి హైదరాబాద్ వయా మల్యాల కు వచ్చి వెళుతున్న లగ్జరీ బస్సులో అదనంగా 10 సీట్లు కేటాయించాలని సోమవారం జగిత్యాల డిఎం కు వినతి పత్రం అందించారు. హైదరాబాద్ కు వెళ్ళే ప్రజలకు అందుబాటుగా నాలుగు సీట్లు గత కొన్ని సంవత్సరాల క్రితం కేటాయించగా, నాలుగు సీట్లు సరిపోకపోవడంతో అదనంగా మరో పది సీట్లను కేటాయించాలని కోరారు. అలాగే నూక పల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉదయం వచ్చే బస్సు విద్యార్థులతో నిండిపోవడంతో స్థానిక ప్రజలకు బస్సులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా మరో బస్సు మల్యాల కు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగా ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నల్లపు మల్లేశం దూస వెంకన్న %జష్త%.మారుతీ తదితరులు ఉన్నారు.

# మాదిగలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం...

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు...**

**మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**




మాదిగ ,మాదిగ ఉప కులాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వారిని తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు వెల్లడించారు, పాపన్నపేట మండల పరిధిలోని



కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు అల్లారం రత్నయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాదిగ, మాదిగ ఉపకులాగా ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ల కోసం మాదిగలు పోరాడుతున్నారని, ఇటీవల సుప్రీంకోర్టు మాదిగ రిజర్వేషన్లు ను ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిందని, దీన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. మాదిగల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని , వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు తమకు అండగా ఉంటే తాము వారి వెంట ఎల్లవేళలా ఉంటామని వెల్లడించారు. మాదిగ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తమ వంతు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు...

## అల్లారంకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలి...

ఎల్లవేళలా కుల మతాలకతీతంగా దళిత వర్గాలను అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అల్లారం రత్నయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని, సమావేశానికి హాజరైన దళిత నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు విజ్ఞాపన పత్రం అందజేశారు. పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, కుల మతాలకతీతంగా బీదల పెన్నిధిగా పేరుగాంచిన రత్నయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చి ఆయనకు సరియైనన్యాయం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి త్యార్ల రమేష్, తో పాటు దళిత సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దసరాలోపు ఉమ్మడి మెదక్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్,

## ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా సత్ఫలితాలనిచ్చిన మంత్రి సురేఖ కృషి..

## దసరాలోపు ఉమ్మడి మెదక్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్,ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా సత్ఫలితాలనిచ్చిన మంత్రి సురేఖ కృషి..

**మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**



దసరాలోపు ఉమ్మడి మెదక్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్,ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా సత్ఫలితాలనిచ్చిన మంత్రి సురేఖ కృషి,ఉమ్మడి మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ దిశగా జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ ప్రయత్నాలు ఫలించాయి. మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయమై ఈ రోజు మంత్రి సురేఖ మంత్రి దామోదర రాజనరసింహతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి తో గంటకు పైగా చర్చలు జరిపారు. పలు సమీకరణాల పై సుదీర్ఘ చర్చ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి నామినేటెడ్ పోస్టుల భర్తీ పై స్పష్టతనిచ్చారు. దసరా లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ పూర్తి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సురేఖకు తెలిపారు.

# బిఎన్ఆర్కెఎస్ సొంత నిర్ణయాలపై మండిపడ్డ టిబిఎన్కెఎస్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జిల్లా కేంద్రంలో బిఎన్ఆర్.కెఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఐదవ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న జిల్లా కమిటీ నిర్ణయంలో సొంత నిర్ణయాలు పాటిస్తున్నారంటూ రాసమల్ల కొమురయ్య తో పాటు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నల్ల కండువాలు వేసుకొని నిరసనలు వ్యక్తం చేశారు. బిఎన్ఆర్.కెఎస్ రాష్ట్ర కమిటీ నుండి జిల్లా కమిటీ నుండి వైదొలిగి రాష్ట్ర అధ్యక్షులు కార్మికులకు సమన్వయ నిర్ణయం పాటిస్తలేరంటూ సబబు కాదని కార్మికులందరికీ న్యాయం చేకూరేలా ఉండాలని అక్టోబర్ 4వ తారీఖు జిల్లా కొత్త కమిటీ వేసుకుంటామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల కొమరన్న,తూడి అంజయ్య,కొమ్మ గళ్ళ కృష్ణ,జెగ్గాని డానియేలు,కుంటి భీమయ్య,పసుల వెంకటస్వామి,తాంద్ర రాములు,ఇల్లెందుల బిక్షపతి,జాగిల్లపురం రమేష్,నాగిళ్ల రాజు,జేరిపోతుల రాజు,పిట్ట బాలకృష్ణ,తిప్పారపు ఉప్పలయ్య,బైరపాక మహేందర్, దారం రవి,నిర్మల సత్యం,అల్వాల రాజు,నీరటి వీరస్వామి,రోడ్డ రాజు. పిట్ట బాలకృష్ణ,తిప్పారపు రమేష్, తిప్పారపు రామచందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా రేషన్ షాప్ ఆర్డర్ కాపీ అందజేత

**మనసాక్షి గొంతుక /మెదక్ ప్రతినిధి**



మండల కేంద్రం పాపన్నపేటలో రేషన్ డీలర్ మలిదొడ్డి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వారి కుమారుడు మలిదొడ్డి కృష్ణ పేరు పై రేషన్ షాప్ ఆర్డర్ కాపీని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ఆయనకి అందించారు. తహసీల్దార్ సతీష్ కుమార్,ఆర్ఐ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్, ప్రశాంత్ రెడ్డి,ముశెట్టి కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రామాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన యం.డి యాకుబ్ పాషా

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం గుడికి జనగామ హమ్ సాత్ ఫౌండేషన్ ఛైర్మన్ యం.డి యాకుబ్ పాషా 25 బస్తాల సిమెంట్ ను అందించి మత సామరస్యాన్ని చాటారు. మహమ్మద్ యాకుబ్ పాషా తన ఆర్థిక సహాయాన్ని జనగామలో గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం కన్నెబోయిన గూడెం మాజీ సర్పంచ్ కంతి రాజలింగం జనగామ హైదరాబాద్ రోడ్డులో ఉన్నటువంటి దర్గా అభివృద్ధి గురించి 5000 రూపాయలు మహమ్మద్ యాకుబ్ పాషా కి అందించారు. మత సామరస్యాన్ని చూసి అక్కడ ఉన్న వారందరూ చాలా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ రామాలయం నిర్మాణంలో నేను పాలు పంచుకోవడం నాకు చాలా ఆనందంగా ఉన్నదని అలాగే నా మిత్రుడు రాజలింగం దర్గా అభివృద్ధి గురించి ఐదు వేల రూపాయలు నాకు అందించడం అభినందనీయమని శతాబ్దాల కాలం నుండి ఈ భారత దేశంలో హిందువులు,ముస్లింలు,క్రైస్తవులు సిక్కులు అన్ని కులాల వారు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఒకరినొకరు సహకరించుకుంటూ,కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు పండుగలకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ భారతదేశంలో అందరూ కలిసిమెలిసి ఉంటారని ఇది మన భారతదేశ గొప్పతనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీస ర్పంచ్ కంతి రాజలింగం,మామిండ్ల జయరాములు,ఉచ్చంతల రాజయ్య,పొనబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యా వాలంటరీకి గౌరవ వేతనం

## - శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి



సెప్టెంబర్ 30 మన సాక్షి గొంతుక

మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల మౌనిక విద్యా వాలంటరీకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రజిత ఆధ్వర్యంలో గౌరవ వేతనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సమావేశంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులు 70 మంది ఉన్నారని టీచర్స్ ఇద్దరమే కాబట్టి మాకు కొంచెం విద్యావాలంటరీని ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించిన మేము విద్యా వాలంటరీ పెట్టుకోమని మా ఫౌండేషన్ నుంచి 6 నెలల విద్యా వాలంటరీ వేతనాన్ని అందజేస్తామని చెప్పడం జరిగింది,తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి కవి రచయిత గాయకుడు చేయూత పౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గఫర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం సుభద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడిగె శాంతమ్మ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జు వెంకటస్వామి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం



**సన్మానం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ నందు అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ కోర్సు ల్యాబ్ అటెండెంట్ గా గత 32 సంవత్సరాల నుండి కళాశాలలో పనిచేస్తున్న గుజ్జు వెంకటస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి,కళాశాల అధ్యాపక బృందం మరియు భోధనేతర సిబ్బంది సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ ఇదే కళాశాలలో చదివి,ఇదే కళాశాలలో పనిచేసి రిటైర్డ్ కావడం చాలా సంతోషకరమైన విషయం అని అలాంటి అవకాశం ఎవరికీ రాదని అన్నారు.కళాశాలలో విద్యార్థులకు ఎప్పటికీ అందుబాటులో ఉండి వారి బాగోగులను చూసిన వెంకటస్వామి రిటైర్డ్ కావడం బాధాకరమైన విషయం అని మరియు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమయనుకూలంగా ఉద్యోగ విరమణ పొందడం అనేది సాధారణ విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,అధ్యపకేతర బృందం మరియు జనగాం జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నియామక పత్రం అందుకున్న డా.గంగిశెట్టి ప్రమోద్ కుమార్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

హైదరాబాదులోని చింతల్ బస్తి ఖైరతాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సంఘ భవనంలో జనగామ జిల్లా ఆర్య వైశ్య మహసభ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కి రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ సత్కరించి నియామక పత్రాన్ని అందజేసి విధి విధాన విధానాలను గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును ఈతోదికంగా పెంచి మంచి సేవా కార్యక్రమాలను విస్తృతపరచాలని జనగామకు ఒక మోడల్ అధ్యక్షుడిగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఎన్నికైన డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ మన్నలను పొంద గలననే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేష్,జనగామ పట్టణ ప్రముఖులు పజ్జురి గోపయ్య,గట్టు వెంకటేశ్వర్లు,బెజుగం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమరజీవి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ గారి సంస్మరణ సభ

**ధర్మకంచ లో సంగారిండ్ల చౌరస్తా దగ్గర జరిగే సంస్మరణ సభను జయప్రదం చేయండి**

**సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ పట్టణ ముద్దుబిడ్డ ప్రజా ఉద్యమాల సారధి ధర్మకంచ ఎర్ర సూర్యుడు జనగామ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కార్మిక ఉద్యమ నేత అమరజీవి కామ్రేడ్ బొట్ల చిన్న శ్రీనివాస్ గారి సంస్మరణ సభను జయప్రదం చేయాలని జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ,సంజయ్ నగర్,అంబేద్కర్ నగర్,ఏసీ రెడ్డి నగర్,బాణాపురం,సాయి నగర్ జ్యోతి నగర్ ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ధర్మకంచ ముద్దుబిడ్డ బొట్ల శ్రీనివాసు ప్రజలకు చేసిన పనులను హమాలి కార్మికులకు మున్సిపల్ కార్మికులకు ఇండ్ల స్థలాల కోసం వార్డులలో ఉన్న సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారం కోసం అనునిత్యం అధికారులను ప్రజలను మమేకం చేస్తూ వారి సమస్యలను పరిష్కారంలో ముందు వరుసలో ఉండేవాడు అని అన్నారు.బొట్ల శ్రీనివాస్ గారి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మరియు సిఐటియు రాష్ట్ర నాయకత్వం వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు శీనన్న స్నేహితులు అందరూ సిపిఎం జిల్లా నాయకత్వం హాజరవుతున్నారు.సభ స్థలం ధర్మకంచ సంగారిండ్ల చవరస్తా దగ్గర నేటి మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభమైందని,కావున అన్ని వర్గాల కవులు కళాకారులు కార్మికులు ఈ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కమిటీ కోరుతుందన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన యువకున్ని కఠినంగా శిక్షించాలి



**కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామం లో మైనర్ బాలికను అత్యాచారం చేసిన యువకున్ని కఠినంగా శిక్షించాలని,ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని జనగామ జిల్లా కురుమ సంఘంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిమాండ్ చేశారు.భాదితురాలి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.మానవ మృగాన్ని ఉరితీయాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోరాటం చేస్తామన్నారు.ఈ ఘటన బాధించిందని,ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా పోలీసులు యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని చట్టాల పై,కుటుంబ వ్యవస్థ,

సమాజం,విలువలు,విద్యా, నైపుణ్యం పై అవగాహనా కల్పించాలని కోరారు.కురుమ సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో గురువన్న పేటకు పిలుపునిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మంగ రామకృష్ణ,దేవర సత్యనారాయణ,రేవెల్లి చంద్రం,బండ ప్రభాకర్,నోముల నర్సిములు,మంగ లక్ష్మణ్, బేడితే వినేయ్, కేమిడీ నరహరి,మంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కేంద్రాన్ని పున ప్రారంభించలి



**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 30. (చెన్నూర్)**

చెన్నూర్ 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో "ఐ సి టి సి"ఎయిడ్స్ పరీక్ష కేంద్రం లేక పోవడంతో చెన్నూర్ తో పాటు పక్కనే ఉన్న కోటపల్లి, వేమనపల్లి మండలాల గర్భిణీలు హెచ్ఐవి అనుమానిత భాదితులు పరిక్షల కోసం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల మరియు గోదావరిఖని ప్రభుత్వ అసుపత్రులకు వెళ్లాల్సి వస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతికోసం వచ్చే గర్భిణీలకు తప్పనిసరిగా ఎయిడ్స్ పరీక్షలు చేయాల్సి ఉంటుంది. వ్యాధి నిర్ధారణ అయినవారు మూడు నెలలకొకసారి మందులు తీసుకోవాల్సి ఉంటుందని గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగులు అనుమానితులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా అక్కడికి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పేద ప్రజలు ఎదుర్కొంటున్నారు. చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 2007లో "ఐ సి టి సి"కేంద్రాన్ని ప్రారంభించారు దానిలో 40 వేల పైచిలుకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు అందులో 12,814 మంది గర్భిణీలు పరీక్షలు చేయగా 31 మందికి వ్యాధి నిర్ధారణ అయింది. 27 వేల మంది అనుమానిత శ్రీ పురుషుల్లో 341 మందికి హెచ్ ఐ వీ సోకింది.చెన్నూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ కేంద్రం పరిధిలో 372 మంది ఎయిడ్స్ రోగులు ఉన్నారు. వీరితోపాటు హెచ్ఐవి టిబీ లక్షణాలు ఉన్న 3400 అందుకే పరీక్షలు చేశారు.16 సంవత్సరాల పాటు చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కేంద్రం కొనసాగిందని. కిందటి సంవత్సరం తర్వాత హేతుబద్ధీకరణ పేరుతో చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్ మందమర్రి లో ఉన్న రెండు ఐ సి టి సి కేంద్రాలను డిసెంబర్ 2023లో మూసివేయడం జరిగింది. ఇటీవల పక్కనే ఉన్నటువంటి ఖానాపూర్ లో ఐసీటీసీ కేంద్రాన్ని వ్యాధిగ్రస్తులు మరియు స్థానిక ఒత్తిడి మేరకు తిరిగి ప్రారంభించడం జరిగింది. మరోపక్క జయశంకర్ జిల్లా మహదేవపూర్ లో కూడా గర్భిణీలు రోగుల ఒత్తిడి మేరకు తిరిగి ఐసిటిసి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. చిన్నోడు తో పాటు కోటపల్లి, వేమనపల్లి, భీమారం, మండలాలకు పెద్దదిక్కుగా ఉన్నటువంటి. చెన్నూరు ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీల కోసం అనుమానిత హెచ్ఐవి టివి లక్షణాలు గల వారి కోసం తిరిగి చెన్నూరులో ఐసీటీసీ కేంద్రాన్ని మళ్లీ ప్రారంభించాలని, బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆస్పత్రి సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# వేద సీడ్స్ చంద్ర గోల్డ్ పత్తి రకం పై రైతులకు అవగాహన సదస్సు




**పాల్గొన్న కంపెనీ రీజినల్ మేనేజర్ నర్సింగరావు**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/చెన్నారావుపేట రూరల్:**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగాపురంలో వేద సీడ్స్ చంద్ర గోల్డ్ పత్తి రకంను రైతు నర్సిరెడ్డిపంట చేనులో పత్తి పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.రైతులు వేదా సీడ్స్ వారి చంద్ర గోల్డ్ పత్తిరకం చూడడానికి 600 కు పైగారైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.చంద్ర గోల్డ్ ప్రత్తి వెరైటీ అన్ని రకాల చీడపీడలను గులాబీ రంగు పురుగుల్ని తట్టుకొని కాయ సైజు లావుగా ఉండి ప్రత్తి తీయటం కూలీలకు చాలాసులువుగా ఉంటుందన్నారు.చెట్టుకి 80 నుండి 100 కాయలవరకు వస్తూ,ప్రత్తి ఎకరానికి సుమారు 13 నుండి 18 క్వింటాల్ల దిగుబడి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం జి.నర్సింగరావు,డిస్ట్రిబ్యూటర్ కిసాన్ సీడ్స్ సత్యనారాయణ రెడ్డి,గాజుల రాము,అజయ్ , భద్రయ్య లింగమూర్తి,ఉపేందర్,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు